## కథానిక

# 'వాటా'

### పి. వి. శ్రీపతి రావు

"నమస్కారం బాబూ!" ఆఫీసరు గదిలోకి అడుగుపెడుతూ అన్నాడు గుర్నాధం.

"నమస్తే! ప్లీజ్ బి సీటెడ్!"

"నాపేరు గుర్నాధం."

"ఐ సీ! వాట్ కెన్ ఐ డూ ఫర్యూ?"

"క్షమించండి. మీరేవీఁ అనుకోనంటే. " నసిగాడు.

"ఏం ఫరవా లేదు. మీకు నేనేం చేయగలనో చెప్పండి."

"మీరేం అనుకోనంటే . . మీ సబార్డినేటు మీద కంప్లెయింటు చేయడానికొచ్చాను."

"ఐ సీ! నా సబార్డినేటు మీదా! అసలేం జరిగిందో చెప్పండి ముందు."

"మీ ఆఫీసు నుంచి నా పెన్షను తాలూకు డబ్బు రావలసుంది బాబూ! మూడు రోజుల్నుంచి తిండీ తిప్పలూ మాని తిరుగుతున్నాను. కనీసం నా అప్లికేషను వంకైనా చూడలేదు. పైగా పాతిక రూపాయలు లంచం అడుగుతున్నాడు మీ గుమాస్తా!"

"వ్వాట్?" ఆశ్చర్యంగా అన్నాడు ఆఫీసరు.

"ఆ పాతిక రూపాయలే ఉంటే నిక్షేపంగా నాలుగు రోజులు కుటుంబం గడిచిపోయేది" దీనంగా చెప్పాడు గుర్నాధం.

"ఐ సీ! మీ దగ్గర పాతిక రూపాయలు లంచం అడిగిన ఆ గుమాస్తా ఎవరో చెప్పండి ముందు" కంగారుగా అన్నాడు ఆఫీసరు.

"మీరలా ఆవేశ పడకండి బాబు! అతని మీద అనవసరంగా కోప్పడకండి. నా పెన్షను తాలూకు డబ్బు వచ్చే ఏర్పాటు చేస్తే నే నెళ్ళిపోతాను", బ్రతిమిలాడుతూ అన్నాడు గుర్నాధం.

"నా క్రింద పనిచేసే గుమాస్తా పాతిక రూపాయలు లంచం అడిగాడంటే చాలా విచిత్రంగా ఉంది. ముందతనెవరో చెప్పండి" తీక్ష్ణంగా అన్నాడు ఆఫీసరు.

"అతని మీద మీరేవీఁ చర్య తీసుకోనంటే చెబుతాను బాబూ!"

"నో నో నో! ఇలాటి వాళ్ళమీద తప్పకుండా ఏక్షన్ తీసుకోవాల్సిందే!" నిక్కచ్చిగా అన్నాడు ఆఫీసరు.

"బాబూ! నా మాట "

మధ్యలోనే అందుకున్నాడు ఆఫీసరు.

"ఇంకీ విషయంలో మీరేమీ మాట్లాడకండి. నాక్రింద పనిచేసే గుమాస్తా పాతిక రూపాయలు లంచం అడిగాడంటే, నాకు, మా డిపార్టుమెంటుకు ఎంత ఇన్సల్ట్! ఐ విల్టేక్ సివియర్ ఏక్షన్! మీరేం భయపడక

## కన్నడ కవిత

### చిర నిరీక్ష

మేగరవళ్ళి రమేష్

*భారతీయులం మేం*
*సర్వకళాసిద్ధులం!*
*చిర నిరీక్షలో సైతం*
*సుప్రసిద్ధులం!!*

*నిరీక్షిస్తూనే పోరాడాం*
*స్వతంత్రం కోసం*
*అది సిద్ధించినా యింకా*
*నిరీక్షిస్తూనే ఉన్నాం -*
*పొట్ట నిండా తిండి, ఒంటి నిండా*
*బట్ట కోసం*

ముందతనెవరో చెప్పండి." ఉద్రేకపడుతున్నాడు.

"బాబూ మీరలా ఉద్రేకపడకండి. ఏదో బుద్ధి గడ్డి తిని అడిగాడు. ఈసారికి అతన్నలా వదిలేసి నా పెన్షన్ నా కిప్పిస్తే .. "

"నో నో! ఐ కాన్ట్ టాలరేట్! అసలిలాంటి వాళ్ళవల్నే యీ దేశమిలా తగలడింది. అతనెవరైనా సరే తప్పకుండా ఏక్షన్ తీసుకోవాల్సిందే." పట్టుదలగా అన్నాడు ఆఫీసరు.

"ఈసారికి మీరు క్షమించి వదిలివేస్తే..."

"మళ్ళీ మొదటికి వస్తున్నారు. వీల్లేదని చెప్తున్నాను కదండీ! అసలిలాంటివి మొగ్గలోనే తుంచి పారేయాలి. వీళ్ళనిలా వదిలేస్తే మనుషుల్తోపాటు దేశాన్ని కూడా మింగేస్తారు. పైగా మా డిపార్టుమెంటుకు చెడ్డపేరొచ్చేది యిలాంటి వారివల్లే! చెప్పండి ఎవరతను?"

"మీ సెక్షన్‌లో పనిచేసే బి-5 గుమాస్తా బాబూ'. నెమ్మదిగా చెప్పాడు గుర్నాధం.

"ఐసీ! గుమాస్తా కోదండమా? అతని మీదిలాంటి కంప్లైయింటు ఎప్పుడూ రాలేదే. అయినా అతని మీద తప్పకుండా చర్య తీసుకోవాల్సిందే! ఇంక మీరు వెళ్ళవచ్చు."

"మీలాంటి ఆఫీసరు డిపార్టుమెంటు కొకరుంటే చాలు బాబూ! చల్లగా పది కాలాలపాటు జీవించండి!" కృతజ్ఞతగా అని సెలవు తీసుకోబోయాడు గుర్నాధం.

"చూడండి! మీరలా వెళ్ళేముందు నేను రమ్మన్నానని అతన్నోసారి పిలవండి. వాడి పని చెబుతాను."

"అలాగే బాబూ!" వెళ్ళిపోయాడు గుర్నాధం.

"స్టుపిడ్! నాకు తెలీకుండా పాతిక రూపాయలు లంచం అడిగాడా! మరి నా వాటా మాటేం చేశాడో?"

ఆఫీసు రూములో నిప్పులమీద కోతిలా చిందులు తొక్కుతున్నాడు ఆఫీసరు సత్యమూర్తి.

*ఓ చిరు ఉద్యోగం, జేబు నిండా*
*డబ్బు కోసం*
*మిన్నంటే ధరలు నేలకు*
*దిగడం కోసం*
*నిరీక్షిస్తూనే ఉన్నాం!*
*ఈ నిరీక్షణే ఉద్యోగంగా*
*ముప్పయ్యేండ్లుగా నిరీక్షిస్తూ ఉన్నాం-*
*ఐదేండ్ల కొకతూరి తొంగిచూసే*
*ఎన్నికల కోసం*
*పాలనా వ్యవస్థ మార్పు కోసం.*
*రాజకీయ దురంధరుల ఊకదంపుడు*
*నోటి చొల్లు జల్లు చిమ్ముతుండగా*
*వారు ఉమిసే వాగ్దానాల ఉమ్మిని*
*మకరంద బిందువుగా నోరు తెరచి*
*చప్పరిస్తూ*
*భ్రమాజనిత దిగ్భ్రాంతిలో*
*కునుకు తున్నాం!*
*ఔరా!*
*ఎంత నిరీక్షించినా మనలో*
*వేడి పుట్టదేం?!*
*విప్లవ జ్వాల రగుల్కొదేం?!*
*బుద్ధుడు, గాంధీ, నెహ్రూ ప్రభృత*
*మహాత్ములు వెలిగించిన ప్రమిదలో*
*జిడ్డాముదం పోసుకొని*
*ఆ చిరుదీపం వెలుగులో*
*నిరీక్షిస్తూనే వున్నాం -*
*మేం భారతీయులం!*
*ఈ చిర నిరీక్షా కళ*
*మాలో జీర్ణించింది*
*అయ్యాం మేం సుప్రసిద్ధులం!*